## సి.యస్.టి.యస్. ప్రభుత్వ కళాశాల

(Accredited by NAAC with B+)

జంగారెడ్డిగూడెం, ఏలూరు జిల్లా, ఆం.ప్ర. - 534447

ఒకరోజు అంతర్జాతీయ అంతర్జాల & ప్రత్యక్ష సదస్సు

అంశం:

# "తెలుగు సాహిత్యం - సాంకేతికత"

తేది: 19-09-2025. Time: IST 10 A.M to 4 P.M

వేదిక : సెమినార్ హాల్ Online : Google Meet



నిర్వహణ

తెలుగు శాఖ

## సి.యస్.టి.యస్. ప్రభుత్వ కళాశాల

(Accredited by NAAC with B+)

జంగారెడ్డిగూడెం, ఏలూరు జిల్లా, ఆం.ప్ర. - 534447

తెలుగు శాఖ

ఒకరోజు అంతర్జాతీయ అంతర్జాల/ప్రత్యక్ష సదస్సు

అంశం: "తెలుగు సాహిత్యం - సాంకేతికత"

తేది: 19-09-2025. Time: IST 10 A.M to 4 P.M

వేదిక : సెమినార్ హాల్ Online : Google M



ముఖ్య అతిథి:
డా. యస్.భరత్ గుప్తా, IAS
డైరెక్టర్
కళాశాల విద్యాశాఖ
మంగళగిరి



గౌరవ అతిథి:
డా. చప్పిడి కృష్ణ,
జాయింట్ డైరెక్టర్,
కళాశాల విద్యాశాఖ
మంగళగిరి



గౌరవ అతిథి:
డా. P V . కృష్ణాజీ
రీజనల్ జాయింట్ డైరెక్టర్,
కళాశాల విద్యాశాఖ
రాజమండ్రి



సదస్సు సంచాలకులు:
డా.యన్.ప్రసాద్ బాబు
ప్రిన్సిపాల్
CSTS ప్రభుత్వ కళాశాల
జంగారెడ్డిగూడెం



ప్రత్యేక ఆహ్వానితులు :
శ్రీ వంశీవ నరసింహ అప్పడు
పద్యవిభూషణ అవార్డు గ్రహీత
మారిషస్



కీలక ఉపన్యాసకులు:
డా. కొల్లెంపూడి గణేష్
ఆచార్యులు
హైదరాబాద్ విశ్వవిద్యాలయము
జర్మని



ప్రధాన వక్త :
శ్రీ పామిరెడ్డి సుధీర్ రెడ్డి
కస్తూరి విజయం పబ్లిషర్
వరల్డ్ వైడ్ పబ్లిషర్
మలేషియా



ప్రధాన వక్త :
ఆచార్య డాక్టర్ వెంకటేశ్వరరావు
కేంద్రీయ విశ్వవిద్యాలయం
హైదరాబాద్



ప్రధాన వక్త :
డా. N.V. కృష్ణా రావు
తెలుగు ఆచార్యులు
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయము
గుంటూరు



ప్రధాన వక్త :
డా. టి. సత్యనారాయణ
పూర్వ తెలుగు శాఖ,
AKNU విశ్వవిద్యాలయము
రాజమండ్రి .

**ళాశాల గురించి** : (Csts) ఛత్రపతి శివాజీ శ్రీ శతజయంతి ప్రభుత్వ ళాశాల, జంగారెడ్డిగూడెం, ఏలూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్.
ఈ కళాశాల 1974 సంవత్సరంలో స్థాపించబడి, రాజమండ్రిలోని ఆదికవి న్నయ విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలగా ర్వహించబడుతుంది. కళాశాల నందు ba(eco, ps), b.com (gen, :a) మరియు b.sc(bot, cs) వంటి అనేక అండర్ గ్రాడ్యుయేట్ ోర్సులు అందుబాటులో కలవు. మొత్తం కళాశాల ప్రాంతం 15 ఎకరాల స్తీర్ణంలో స్థాపించబడింది. స్వాతంత్ర్య సమరయోధులు మరియు ామాజికవేత్త అయినటువంటి శ్రీ చింతలపాటి సీతా రామచంద్ర రప్రసాద్ మూర్తి రాజా వ్యవస్థాపకులుగా మరియు శ్రీ చిర్రోజు ూర్యనారాయణ భూదాన కర్త గారి సహకారంతో నిర్మించబడింది. శ్రీ త్రపతి శివాజీ 300 సంవత్సరాల జయంతి వేడుకల సందర్భంగా ఈ ళాశాల కు ఛత్రపతి శివాజీ శ్రీ శత జయంతి కళాశాలగా నామకరణం ేశారు.
ఈ కళాశాలలో చదువుకునే విద్యార్థులు ముఖ్యంగా జంగారెడ్డిగూడెం రిసరాల ప్రాంతాల నుంచి వచ్చిన వారు కావున, వారి కొరకు మూడు ాలుర హాస్టళ్లు, మూడు బాలికల హాస్టళ్లు ప్రభుత్వం నిర్వహిస్తుంది. ందులో ఉండి విద్యార్థులు చక్కగా చదువుకుంటున్నారు. 2021 నుంచి 2024 వరకు కళాశాల ప్రిన్సిపాల్ గారు మరియు అధ్యాపకుల కృషి లన కళాశాల నాక్(naac) నందు b+ గ్రేడ్ సాధించినది. అదే విధంగా ఈ అంతర్జాతీయ సదస్సు ద్వారా కళాశాల ప్రపంచ స్థాయిలో గుర్తింపు ెచ్చుకుంటుందని ఆశిస్తున్నాము.

**తెలుగు శాఖ గురించి** : జంగారెడ్డి గూడెం సి ఎస్ టి ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు తెలుగు శాఖ ఒక ప్రధాన శాఖగా భాసిల్లుతోంది. ఈ శాఖ 1974 సంవత్సరంలో ప్రారంభించబడింది. ఈ శాఖలో అనేకమంది ఉత్తమ ఉపన్యాసకులు పనిచేశారు. తెలుగు శాఖ లో చదివిన విద్యార్థులు కొంతమంది ఉన్నత విద్యను అభ్యసించి, మంచి పేరును సంపాదించుకున్నారు.

**సదస్సు లక్ష్యం**: ఈ సదస్సు ద్వారా స్పెషల్ తెలుగు చదువుతున్న విద్యార్థులకు, అదేవిధంగా సాధారణ తెలుగు చదువుతున్న విద్యార్థులకు ప్రపంచ స్థాయి జ్ఞానాన్ని, సాహిత్యం మరియు సాంకేతికత రంగం గురించిన సమాచారం అందించాలనే లక్ష్యంతో, తెలుగు సాహిత్యం ద్వారా సాంకేతిక రంగంలోనూ మంచి ఉపాధి అవకాశాలు ఉన్నాయని, ప్రపంచ స్థాయిలో సాంకేతిక ద్వారా తెలుగు సాహిత్యం విస్తరిస్తుందని తెలియజేయుట కొరకు అంతర్జాతీయంగా 6 గురు ప్రధాన వక్తలను వివిధ దేశాల ఆచార్యులను మరియు మన దేశ విశ్వవిద్యాలయాల నుండి ఆచార్యులను ఈ సదస్సుకు అతిథులుగా ఆహ్వానించడం జరిగినది. ముఖ్యంగా విద్యార్థులకు, మిగిలిన కళాశాలల అధ్యాపకులకు, పరిశోధకులకు ఈ సదస్సు యొక్క అవశ్యకత ను తెలియజేయాలనే లక్ష్యంతో ఈ సదస్సు నిర్వహించడం జరుగుతున్నది.

## "తెలుగు సాహిత్యం -సాంకేతికత" అనే అంశంపై ఒక రోజు "అంతర్జాతీయ సదస్సు"

### కార్యక్రమ నిర్వహణ సరళి

**తేది: 19-09-2025**

సమయం: *(IST: 10.00 am to 5.00 pm)*
**ప్రారంభ సమావేశం**: *(ఉ: 10-00 నుండి 10.45 గంటల వరకు)*
ఆహ్వానం: డా. జి. వెంకటలాల్, తెలుగు శాఖాధ్యక్షులు.
అధ్యక్షులు:డా.యస్.ప్రసాద్ బాబు, ప్రిన్సిపాల్, CSTS ప్రభుత్వ కళాశాల, జంగారెడ్డి గూడెం.
జ్యోతి ప్రజ్వలన: డా. పివి కృష్ణాజీ, RJDCE, జోన్-II, రాజమండ్రి.
ముఖ్య అతిధి: శ్రీ సంజీవ నరసింహ అప్పడు, పద్మ విభూషణ్ అవార్డు గ్రహీత, మారిషస్.
**గౌరవ అతిధి**: డా.ఎస్.భరత్ గుప్తా, IAS, డైరెక్టర్, కళాశాల విద్యాశాఖ, ఆంధ్ర ప్రదేశ్
**కీలకోపన్యాసం** *(ఉ:10.45 నుండి 11.30 గంటల వరకు)*
డా.తొట్టెంపూడి శ్రీ గణేష్, ఆచార్యులు, హైడెల్ బర్గ్ విశ్వవిద్యాలయం, జర్మనీ.
**ప్రత్యేక ప్రసంగికులు**: *(ఉ:11.30 నుండి 12.00 గంటల వరకు)*
శ్రీ పమ్మిరెడ్డి సుధీర్రెడ్డి, కస్తూరి విజయం పబ్లిషర్, మలేషియా.
**మొదటి సమావేశం** *(మ: 12-00 నుండి 1.00 గంటల వరకు)*
అధ్యక్షులు: ఆచార్య దార్ల వెంకటేశ్వర రావు, తెలుగుశాఖ, HCU, హైదరాబాద్.
**ద్వితీయ సమావేశం** *(మ:2.00 నుండి 3.00 గంటల వరకు)*
అధ్యక్షులు: ఆచార్య ఎస్.వి. కృష్ణారావు, తెలుగుశాఖ, ANU, గుంటూరు.
**తృతీయ సమావేశం** *(మ:3-00 నుండి 4.00 గంటల వరకు)*
అధ్యక్షులు: డా. టి. సత్యనారాయణ, పూర్వ ఆచార్యులు, AKNU, రాజమండ్రి.
**ముగింపు సమావేశం**: *(సా: 4.00 నుండి 4.45 గంటల వరకు)*
అధ్యక్షులు: డా. ఎస్.ప్రసాద్ బాబు, ప్రిన్సిపాల్, CSTS ప్రభుత్వ కళాశాల, జంగారెడ్డిగూడెం.
**ముఖ్యఅతిధి**: డా. చప్పిడి కృష్ణ, జాయింట్ డైరెక్టర్, కళాశాల విద్యాశాఖ ఆంధ్రప్రదేశ్.
**పర్యవేక్షణ**: 1. శ్రీబి. శ్రీనివాస రావు, వైస్ ప్రిన్సిపాల్.
CSTS ప్రభుత్వ కళాశాల, జంగారెడ్డిగూడెం.
2. డా.ఎం.మధు, IQAC కోఆర్డినేటర్, CSTS ప్రభుత్వ కళాశాల, జంగారెడ్డిగూడెం.
**వందన సమర్పణ** *(సా: 4.45 గంటలకు)*: డా.జి. వెంకట లాల్, తెలుగుశాఖాధ్యక్షులు.
పత్రాలను పంపించవలసిన మెయిల్ ఐడి: *drgvlal06@gmail.com*
రుసుము పంపించవలసిన UPI నెంబర్ : **9949264650**
సంప్రదించవలసిన నెంబరు:
**9949264650**

## పత్ర సమర్పణకు ఆహ్వానం

"తెలుగు సాహిత్యం - సాంకేతికత" అనే అంశంపై "అంతర్జాతీయ (అంతర్జాల & ప్రత్యక్ష సదస్సులో పాల్గొనాలనే ఆసక్తి ఉన్న ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ఆచార్యుల మరియు పరిశోధక విద్యార్థులు సదస్సు నందు నమోదు చేసుకోవాల్సిందిగా కోరుచున్నాము.

**పత్రసమర్పణ చేయు వారికి సూచనలు**

- పత్ర సమర్పణ చేయదలచుకున్న అధ్యాపకులు మరియు పరిశోధక విద్యార్థుల "తెలుగు సాహిత్యంలో సాంకేతికత" కు సంబంధించిన ఏదైనా ఒక అంశాన్ని తీసుకొనవలెను.
- తమ పత్రాలను తేది: 10-09-2025 నాటికి పంపించవలెను.
- ms word లోని font: times new roman or gowthami, size: heading 14, matter 12 లో టైప్ చేయవలెను.
- పూర్తి పత్రాలను open file ను 4 నుండి 6 పేజీలలో drgvlal06@gmail.com అనే మెయిల్ ఐడికి పంపవలసిందిగా కోరుచున్నాము.
- ఈ సదస్సులో వచ్చిన వ్యాసాలలో నాణ్యత కలిగిన పత్రాలను పరిశీలించి Issn నెంబరు గల అంతర్జాతీయ పత్రికలో ప్రత్యేక సంచికగా ప్రచురించడం జరుగుతుంది.
- మీరు పంపిన పత్రాలను సరియైన పత్ర సమర్పణ పద్ధతిలో పంపించవలెనని మనవి.
- రిజిస్ట్రేషన్ కొరకు రుసుము rs. 200/-, పత్ర సమర్పణ మరియు రిజిస్ట్రేషన్ కలి rs 1000/- లను 9949264650 అనే నెంబర్ కు upi ద్వారా చెల్లించగలరు.
- ఈ సదస్సులో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధ్రువ పత్రముతో పాటు హాజరు పత్రాన్ని కూడ అందించబడును. పత్ర సమర్పణ చేసిన వారికి సదస్సు రోజున ప్రత్యేక సంచి అందించబడును.

**ముఖ్య గమనిక :**

- ఈ సదస్సులో పాల్గొనే కళాశాల అధ్యాపకులకు కళాశాల విద్యాశాఖ వారిచే OD సౌకర్యం కూడా కలదు.

**పత్ర సమర్పణ అంశాలు:**

1. తెలుగు అంతర్జాలంలో సాంకేతికత ప్రాధాన్యత,
2.సాహిత్య సృష్టిలో సాంకేతికత పరికరాలు
,3.సాంకేతికత సాహిత్యం డిజిటల్ యుగం,
4. సాంకేతికత ప్రాచీన భాషల ప్రభావం
5. తెలుగులో సాంకేతిక వెలుగులు
6.నూతన సాహిత్య సాంకేతికత సంస్థలు
7. అంతర్జాలంలో తెలుగు సాంకేతికత ప్రాముఖ్యత
8. సాంకేతికత ద్వారా ప్రపంచ స్థాయికి తెలుగు సాహిత్యం
9. తెలుగు సాహిత్యంలో సాంకేతికత తీరు తెన్నులు
10. తెలుగు సాహిత్యంలో సాంకేతికత వల్ల కలిగే ప్రయోజనాలు, లాభాలు - నష్టాలు
11. గ్రామీణ సాయి సాహిత్యంలో సాంకేతికత ప్రాముఖ్యత
12. తెలుగు సాహిత్య ప్రక్రియలపై సాంకేతిక ప్రభావం మొదలైనవి.

- పైన ఇవ్వబడిన అంశములే కాకుండా, సదస్సులకు సంబంధించిన ఇతర అంశములను కూడా పత్ర సమర్పకులు తీసుకొనవచ్చును
- .

**రిజిస్ట్రేషన్ ఫీజు: Rs. 200/-**
**పేపర్ పబ్లికేషన్ ఫీజు : Rs. 800/-**
**రిజిస్ట్రేషన్ & పేపర్ పబ్లికేషన్ రెండిటికీ కలిపి ఫీజు : Rs. 1000/-**
**ఫోన్ పే / గూగుల్ పే లేదా ఇతర యూపీఐ ఐడి ల నుండి ఈ క్రింది నంబర్ కు చేయగలరు.**
**మొబైల్ నం. : 9949264650**
**ఇతర వివరములకు సంప్రదించండి సంప్రదించవలసిన నంబరు : 9949264650**

| పర్యవేక్షకులు | పర్యవేక్షకులు | సదస్సు కార్య నిర్వాహకులు |
|---|---|---|
| డా. యమ్. మధు | బి. శ్రీనివాస్ | డా. జి. వెంకట లాల్ |
| కళాశాల IQAC కోఆర్డినేటర్ | కళాశాల వైస్ ప్రిన్సిపాల్ | కళాశాల తెలుగు శాఖాధ్యక్షులు |

**Paid to**



Dr G. V. Lal Sir

జంగారెడ్డిగూడెం

తెలుగు V Lal

+919949264650

**₹1,000**

Banking N... : Mr Venkata...gavathu

Transfer Details

Transaction ID

T2509021612021241667474

Debited from

XXXX576115 ₹1,000

UTR: 008755561594

Powered by

UPI YES BANK


GPS Map Camera
Jangareddigudem, Andhra Pradesh, India
12-10, Near Govt Degree College, Jangareddigudem, Andhra Pradesh
534447, India
Lat 17.131175° Long 81.289651°
19/09/2025 01:04 PM GMT +05:30
Google

NAAC: B+ (III Cycle)

# CHATRAPATHI SIVAJI TRI SATA JAYANTHI (CSTS) GOVT. KALASALA

*Enter to Learn - Leave to Serve*

## Jangareddigudem, EluruDist

Phone : 08821-225310, Visit us at : www.cstsgk.ac.in

E-Mail :jangareddigudem.manatv@gmail.com

Date: 19-09-2025.

## Attendance Certificate

This is to certify that Dr. D. Kanaka Mahalakshmi, Lecturer in Telugu has attended an International Seminar on **"Telugu Sahityam - Sankethikatha"** conducted by the Department of Telugu, CSTS Government Degree Kalasala, Jangareddigudem, Eluru District, Andhra Pradesh on 19-09-2025. The participant has not been paid any TA/DA. This may be treated as On Duty (OD).

Convener

19/9/25

Principal

Principal
CSTS Govt. Kalasala
Jangareddigudem-534447
Eluru Dist.,A.P

NAAC: B+ (III Cycle)

# CHATRAPATHI SIVAJI TRI SATA JAYANTHI (CSTS) GOVT. KALASALA

*Enter to Learn - Leave to Serve*

## Jangareddigudem, EluruDist

Phone : 08821-225310, Visit us at : www.cstsgk.ac.in
E-Mail :jangareddigudem.manatv@gmail.com

Date: 19-09-2025.

## Appreciation Letter

This is to certify that Dr. D. KANAKA MAHALAKSHMI, LECTURER IN TELUGU has acted as a **Resource Person** in the International Seminar on **"Telugu Sahityam-Sankethikatha"** conducted by the Department of Telugu, CSTS Government Degree Kalasala, Jangareddigudem, Eluru District, Andhra Pradesh on 19.09.2025. He/she has successfully acted as a Technical Chair for the Session 1/ 2/3/4/5/6/7/8.

Convener

Principal 19/9/25

Principal
CSTS Govt. Kalasala
Jangareddigudem-534447
Eluru Dist.,A.P

Established : 1974

CHATRAPATI SIVAJI TRI SATHAJAYANTHI

# GOVERNMENT KALASALA

JANGAREDDIGUDEM, Eluru District, Andhra Pradhesh- 534 447

## DEPARTMENT OF TELUGU

## CERTIFICATE

This is to certify that Dr. D. Kanaka Mahalakshmi, Lecturer in Telugu, SCIM Govt. College(A), Tanuku has participated and presented a paper titled, "Sankethikathatho Telugu Bhasha Vikasam : Avakaashaalu, Savaallu" in One-day International Seminar on "Telugu Sahityam – Sankethikatha" organized by the Department of Telugu, CSTS Government Kalasala (NAAC With B+ Grade) Jangareddigudem on 19-09-2025.

Dr. G. Venkata Lal
Convenor

Dr. N. Prasad Babu
Principal

సి.యస్.టి.యస్. ప్రభుత్వ కళాశాల


(Accredited by NAAC with B+)

జంగారెడ్డిగూడెం, ఏలూరు జిల్లా, ఆం.ప్ర. - 534 447

అంతర్జాతీయ సదస్సు

# తెలుగు సాహిత్యం - సాంకేతికత

## ప్రత్యేక సంచిక



సంపాదకత్వం :

డా॥ జి. వెంకట లాల్

| | |
|---|---|
| Book Title | : **Telugu Sahithyam – Sankethikatha** |
| Editor. | : **Dr. G. Venkata Lal** |
| Book Subject | :Telugu |
| Book Category | : Edited book |
| Copy Right | : Editor |
| First Edition | :September ,2025,Volume-1 |
| Book Size | : B5(Double Crown) |
| Paper | : 21kg, Maplitho NS |
| Price | : Valuable |
| Published by | : Published by: **Sahithyatharangini Telugu Journal ISSN:3048-5908**<br>Impact Factor : 5.379(SJIF), Andhra Pradesh, India |
| Contact | : 91 21 03 98 99 |
| E-Mail | : sahithyatharangini@gmail.com |

ISSN Issued by

ISSN National Centre,
National Science Library
CSIR-NISCPR, 14 Satsang Vihar Marg,

New Delhi – 110067

First Edition September, 2025

**Disclaimer:** The Publisher and editor cannot be held responsible for errors or any consequences arising from the use of information in this Book; the views and opinions expressed herein are of the authors and do not necessarily reflect those of the publisher and editors. © All rights reserved. No part of the book may be reproduced, in any form or any means, without permission in writing from the publisher ,Editor, and the author.

# సాహిత్య తరంగిణి

ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:5.379(SJIF)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Special Issue-1, 2025


## అంతర్జాతీయ సదస్సు

# తెలుగు సాహిత్యం – సాంకేతికత

## (ప్రత్యేక సంచిక)

# విషయ సూచిక


| క్ర.సం. | వ్యాసం పేరు | వ్యాస కర్త పేరు | పుట |
|---|---|---|---|
| 1 | కీలకోపన్యాసం: తెలుగు భాష-సాహిత్యం – ఆధునికత - ఆవశ్యకత | డా. గణేష్ తొట్టెంపూడి | 1 |
| 2 | అంతర్జాలంలో తెలుగు భాషను వాడడంలో గల సాంకేతిక సమస్యలు: అనుభవాలు | ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు | 9 |
| 3 | తెలుగు భాషా ప్రచారాభివృద్ధిలో సాంకేతికత పాత్ర | ఆచార్య ఎన్ వి కృష్ణారావు | 21 |
| 4 | డిజిటల్ యుగంలో తెలుగు సాహిత్యం భవిష్యత్తు దిశ | డా. టి. సత్యనారాయణ | 29 |
| 5 | సాంకేతికాభివృద్ధి ద్వారా మాతృభాషలో ఉపాధి అవకాశాలు | డా. జి. వెంకట లాల్ | 34 |
| 6 | అంతర్జాల తెలుగు రేడియో ప్రసార గూళ్ళు | డా. పి. విజయ కుమార్ | 42 |
| 7 | విద్యార్థి కేంద్రీకృత భాషా-సాహిత్య పాఠ్యాంశాల బోధనలో సాంకేతికత | డా. టి. జాన్ కిరణ్ బాబు | 51 |
| 8 | తెలుగు లిప్యంతరీకరణ - ఖతుల కచ్చితత్వం | డా. మెండా దేవానంద్ కుమార్ | 60 |
| 9 | సాంకేతికతతో తెలుగు భాషా వికాసం : అవకాశాలు, సవాళ్లు | డా. డి. కనక మహాలక్ష్మి | 67 |
| 10 | ఆధునిక సాంకేతిక పుత్రికలు 'ఈ'పత్రికలు | డా. సుంకర గోపాలయ్య | 71 |
| 11 | సాంకేతికతతో తెలుగు సాహిత్య పరిణామం | డా. కే. సోమరాజు | 76 |
| 12 | తెలుగు భాష – సాంకేతికత | డా. పి. వి. లక్ష్మణరావు | 80 |
| 13 | ప్రపంచీకరణ నేపథ్యం - తెలుగులో సాంకేతికతా వికాసం | డా. జి. శై లమ్మ | 91 |
| 14 | తెలుగు సాహిత్య విశ్లేషణలో డేటా సైన్స్ మరియు యంత్ర అభ్యాసం పాత్ర | డా. కోలా శేఖర్ | 97 |
| 15 | తెలుగు భాషా పరిరక్షణ నిలయం – సాంకేతికత | డా. బి. ప్రేమ్ కుమార్ | 102 |
| 16 | సాంకేతిక వెలుగులో తెలుగు భాష | డా. సద్మిక లలిత | 107 |
| 17 | తాకేతెర చరవాణులలో తెలుగు భాషా వినియోగం | డా. తన్నీరు సురేశ్ | 113 |

# సాహిత్య తరంగిణి

ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:5.379(SJIF)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Special Issue-1, 2025

## సాంకేతికతతో తెలుగు భాషా వికాసం : అవకాశాలు, సవాళ్లు

డా. డి. కనక మహాలక్ష్మి,
తెలుగు అధ్యాపకురాలు,
యస్. సి. ఐ. యమ్. ప్రభుత్వ కళాశాల (స్వ. ప్ర.), తణుకు,
చరవాణి నం. 8639251531,
మెయిల్ ఐడి : darapureddykmlaksshmi@gmail.com

**పరిచయం:** భాష, సాహిత్యం రెండూ కూడా సమాజం యొక్క ఆత్మ వంటివి. అవి కాలంతో పాటు పరిణామం చెందుతూ ఉంటాయి. ఈ పరిణామ ప్రక్రియలో సాంకేతికత ఒక నిర్ణయాత్మకమైన పాత్ర పోషిస్తోంది. వేల సంవత్సరాల చరిత్ర కలిగిన తెలుగు భాష, మొదట శాసనాల రూపంలో, ఆ తర్వాత తాళపత్ర గ్రంథాలలో, ఆపై ముద్రణా యంత్రాల ద్వారా, ప్రస్తుతం డిజిటల్ మాధ్యమాల సహాయంతో కొత్త శిఖరాలను అధిరోహిస్తోంది. ఈ ఆధునిక యుగంలో, సమాచార సాంకేతికత తెలుగు భాషా వికాసానికి, సాహిత్య విస్తరణకు ఒక కీలక సాధనంగా మారింది.

సాంకేతికత ప్రభావాలను వివిధ కోణాల నుంచి అనగా భాషా వికాసం, సోషల్ మీడియా ప్రభావం, డిజిటల్ సాహిత్యం, కథా రచనలోని మార్పులు, మరియు ప్రచురణ రంగంలో సంభవించిన విప్లవాత్మక మార్పులు. ఈ అంశాలన్నింటినీ సమగ్రంగా పరిశీలించి, భవిష్యత్తులో తెలుగు భాషా సాహిత్య గమనం ఎలా ఉండబోతుందో అంచనా వేయడమే ఈ అధ్యయనం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

**తెలుగు భాషా వికాసం: వేగవంతమైన వ్యాప్తి, తగ్గుతున్న ప్రమాణాలు:** తెలుగు భాషా చరిత్రలో సాంకేతికత మొదటిసారిగా ఒక కొత్త అధ్యాయాన్ని లిఖించింది. గతంలో భాష వ్యాప్తి ఎక్కువగా మౌఖిక సంప్రదాయం లేదా ముద్రణా పత్రికల ద్వారా జరిగేది. కానీ 21వ శతాబ్దంలో యూనికోడ్ (Unicode) ఆవిష్కరణ తెలుగుకు అంతర్జాతీయ స్థాయిలో ఒక గుర్తింపును తీసుకొచ్చింది. యూనికోడ్ సహాయంతో తెలుగు అక్షరాలను కంప్యూటర్లలో, మొబైల్ ఫోన్లలో సులభంగా టైప్ చేయడం, నిక్షిప్తం చేయడం, ఒకే ఫైల్ ఫార్మాట్‌లో పంచుకోవడం సాధ్యమైంది. దీని వలన గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి అంతర్జాతీయ సంస్థలు తెలుగు ఫాంట్లు, కీబోర్డ్ లేఅవుట్లు, స్పెల్ చెక్, ఆటో కరెక్ట్ వంటి సాఫ్ట్‌వేర్ సౌకర్యాలను విస్తృతంగా అందుబాటులోకి తీసుకొచ్చాయి. ఇది

ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:5.379(SJIF)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Special Issue-1, 2025

తెలుగును కేవలం సాహిత్యానికే కాకుండా, విద్య, వ్యాపారం, వినోదం వంటి అన్ని రంగాలలోనూ ఉపయోగించేలా చేసింది. అమెరికా, యూరప్, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో నివసిస్తున్న తెలుగు ప్రజలు తమ మాతృభాషకు సులభంగా చేరువయ్యారు. ఇది తెలుగు భాష యొక్క అంతర్జాతీయీకరణకు ఒక బలమైన పునాదిని వేసింది.

అయితే, ఈ వేగవంతమైన వ్యాప్తి కొన్ని ప్రతికూలతలను కూడా తెచ్చింది. రోమన్ లిపిలో తెలుగును రాయడం ("ela unnaru"), అసంబద్ధమైన ఆంగ్ల పదాలను విపరీతంగా కలపడం వలన భాష యొక్క స్వచ్ఛత దెబ్బతింటోందని విమర్శలు వస్తున్నాయి. సాంప్రదాయ వ్యాకరణ నియమాలు, అక్షర శుద్ధి పట్ల శ్రద్ధ తగ్గిపోవడంతో భాషా ప్రమాణాలు దిగజారుతున్నాయనే భయం వ్యక్తమవుతోంది. సాంకేతికత అందించిన సులభత్వం వలన, భాషను సంపూర్ణంగా నేర్చుకోవాలనే ఆసక్తి తగ్గుతోందని కొందరు భాషావేత్తలు ఆందోళన చెందుతున్నారు. ఇది భవిష్యత్తులో తెలుగు భాష యొక్క గుణాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉంది.

**సోషల్ మీడియా, ఇంటర్నెట్: సృజనాత్మకతకు వేదిక, అక్షరదోషాలకు నిలయం:** ఇంటర్నెట్ విప్లవం, ముఖ్యంగా సోషల్ మీడియా ఆవిర్భావం తెలుగు భాషా వాడకాన్ని ఒక కొత్త స్థాయికి తీసుకెళ్లింది. ఫేస్‌బుక్, వాట్సాప్, యూట్యూబ్, టెలిగ్రామ్ వంటి వేదికలు ప్రతి ఒక్కరినీ కవిగా, రచయితగా, విశ్లేషకుడిగా మార్చాయి. ఒక చిన్న కవిత, కథ లేదా అభిప్రాయం కూడా క్షణాల్లో వేలాది మందికి చేరుతోంది. ఇది సృజనాత్మకతకు ఒక బలమైన ప్రోత్సాహాన్ని అందించింది. యువత తమ భావాలను కవితలు, మీమ్స్, రీల్స్ రూపంలో వ్యక్తం చేయడం ద్వారా భాషా వాడకం మరింత విస్తరించింది. ఇది తెలుగు ప్రజల మధ్య భావోద్వేగ బంధాన్ని బలోపేతం చేసి, సాహిత్య చర్చలకు ఒక సజీవ వేదికను కల్పించింది.

ఈ అనుకూలతలతో పాటు, కొన్ని ప్రతికూలతలు కూడా ఉన్నాయి. సోషల్ మీడియాలో తెలుగు వాడకం వలన అక్షర, వ్యాకరణపరమైన దోషాలు విపరీతంగా పెరిగిపోయాయి. అక్షరదోషాలతో నిండిన పోస్టులు విపరీతంగా ప్రచారంలోకి రావడం వలన అవి ఒక ప్రమాణంగా మారే ప్రమాదం ఉంది. అంతేకాకుండా, అనవసరమైన పదజాలం, వాక్యం నిర్మాణంపై శ్రద్ధ లేకపోవడం వల్ల భాష యొక్క నాణ్యత దెబ్బతింటోందని విమర్శలు ఎదురవుతున్నాయి. ఇది కేవలం భాషా వాడకాన్ని పెంచిందే తప్ప, భాష యొక్క గుణాన్ని పెంచలేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**డిజిటల్ సాహిత్యం, ఈ-బుక్స్: సులభ లభ్యత, కాపీరైట్ సమస్యలు:** డిజిటల్ సాహిత్యం తెలుగు పఠన సంస్కృతిలో ఒక విప్లవాత్మక మార్పు తెచ్చింది. ఈ-బుక్స్ (e-books), ఆడియోబుక్స్,

ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:5.379(SJIF)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Special Issue-1, 2025

డిజిటల్ లైబ్రరీలు ఒక బటన్ నొక్కితే అందుబాటులోకి వస్తున్నాయి. ఈ పరిణామం తెలుగు పుస్తకాలను ప్రపంచంలోని ఏ మూల నుంచైనా పొందడానికి వీలు కల్పించింది. ఇది ప్రవాస తెలుగు ప్రజలకు, రచయితలకు ఒక వరం లాంటిది. కిండిల్ డైరెక్ట్ పబ్లిషింగ్ వంటి ప్లాట్‌ఫామ్‌లు కొత్త రచయితలకు, ప్రచురణ కర్తల అవసరం లేకుండా తమ రచనలను ప్రపంచానికి అందించే అవకాశం కల్పించాయి. ఇది సాహిత్య రంగంలో ప్రజాస్వామ్యాన్ని పెంచింది.

అయితే, ఈ డిజిటల్ యుగంలో కొన్ని ప్రతికూలతలు కూడా ఉన్నాయి. కాగితం పుస్తకాన్ని చదివే అనుభూతి, ఏకాగ్రత డిజిటల్ తెరలపై లభించడం లేదు. నోటిఫికేషన్లు, ఇతర యాప్‌ల వల్ల చదువరుల దృష్టి పక్కదారి పడుతోంది. అన్నింటికంటే ముఖ్యంగా, కాపీ హక్కుల ఉల్లంఘన (పైరసీ) ఒక పెద్ద సమస్యగా మారింది. ఒక ఈ-బుక్‌ను సులభంగా కాపీ చేసి, ఎందరికో పంపించడం వలన రచయితలకు ఆర్థికంగా నష్టం కలుగుతోంది. ఇది రచయితలకు, ప్రచురణకర్తలకు డిజిటల్ పబ్లిషింగ్ పట్ల ఒక విధమైన భయాన్ని సృష్టిస్తోంది.

**తెలుగు కథా సాహిత్యం: కొత్త వస్తువులు, నాణ్యతలో తగ్గుదల:** సాంకేతికత ప్రభావం తెలుగు కథా సాహిత్యంపై కూడా స్పష్టంగా కనిపిస్తోంది. పాత కథలలో కుటుంబ సంబంధాలు, సామాజిక సమస్యలు ప్రధానంగా ఉంటే, నేటి కథలలో సాఫ్ట్‌వేర్ రంగం, ఆన్‌లైన్ సంబంధాలు, సైబర్ క్రైమ్ వంటి ఆధునిక అంశాలు ఇతివృత్తాలుగా మారుతున్నాయి. సాంకేతికత కారణంగా పాఠకుల దృష్టి వ్యాప్తి తగ్గిపోవడంతో, కథలు మరింత సంక్షిప్తంగా (Flash Fiction, Micro Stories) మారుతున్నాయి. ఇది కథకులను తక్కువ పదాల్లో ఎక్కువ భావాలను వ్యక్తం చేసేలా ప్రోత్సహిస్తోంది.

అయినప్పటికీ, కథా సాహిత్యం నాణ్యతలో లోపాలు కనిపిస్తున్నాయని విమర్శలు వస్తున్నాయి. ఆన్‌లైన్ వేదికల్లో నాణ్యత కంటే పరిమాణానికే ఎక్కువ ప్రాధాన్యత లభిస్తోంది. ప్రతి ఒక్కరూ తాము రాసినదాన్ని ప్రచురించుకోవడం వలన, మంచి కథలను గుర్తించడం కష్టమవుతోంది. సంపాదకీయ క్రమశిక్షణ లోపించడం వల్ల కథలలో లోతైన విశ్లేషణ, చక్కటి శైలి తగ్గిపోతున్నాయని కొందరు విమర్శకులు ఆందోళన చెందుతున్నారు. ఇది కథా సాహిత్యం యొక్క స్థాయిని తగ్గించే ప్రమాదం ఉంది.

**పత్రికలు, ఆన్‌లైన్ పబ్లికేషన్ లు: ప్రాణవాయువు, నిబంధనలు లేని ప్రవాహం:** తెలుగు సాహిత్య వికాసంలో పత్రికల పాత్ర అమూల్యం. 20వ శతాబ్దంలో భారతి, కృష్ణాపత్రిక వంటివి ఒకప్పుడు కథా సాహిత్యానికి ప్రాణం పోశాయి. ఇప్పుడు ఆన్‌లైన్ పబ్లికేషన్లు ఈ సంప్రదాయాన్ని డిజిటల్ రూపంలో కొనసాగిస్తున్నాయి. ఇ-తెలుగు, కథలు.కామ్ వంటి వేదికలు కొత్త రచయితలకు

ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:5.379(SJIF)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Special Issue-1, 2025

అవకాశాలు కల్పిస్తూ, భౌగోళిక పరిమితులను చెరిపివేశాయి. ఇవి సాహిత్యానికి ఒక ప్రాణవాయువు లాంటివి. పాఠకులు కథలపై తక్షణ అభిప్రాయాలు పంచుకోవడం వలన రచయిత-పాఠకుల మధ్య సజీవమైన సంభాషణ నెలకొల్పబడింది.

అయితే, ఈ ఆన్‌లైన్ ప్రచురణల ప్రవాహం ఒక నిబంధనలు లేని నదిలా మారింది. సాంప్రదాయ పత్రికలలో ఉండే కఠినమైన సంపాదకీయ విధానం, నాణ్యతా ప్రమాణాలు వంటివి ఆన్‌లైన్ వేదికలలో లేకపోవడం అనేది ఒక లోపమని చెప్పుకోవచ్చు. ఎడిటోరియల్ టీమ్ లేకుండానే రచనలు ప్రచురించబడటం వలన మంచి రచనలను గుర్తించడం చాలా కష్టమవుతోంది. ఇది సాహిత్య విలువలను దిగజార్చే ప్రమాదం ఉంది.

**ముగింపు:** మొత్తంగా, సాంకేతికత అనేది తెలుగు భాషా, సాహిత్య వికాసానికి ఒక వరమా లేక శాపమా అనే ప్రశ్నకి ఒకే సమాధానం ఉండదు. ఇది ఒక నాణేనికి రెండు వైపులా వంటిది. సాంకేతికత భాషా వ్యాప్తిని, సాహిత్యానికి కొత్త దారులను తెరిచింది. కొత్త తరం రచయితలకు, పాఠకులకు ఇది అద్భుతమైన అవకాశాలను ఇచ్చింది. కానీ, అదే సమయంలో భాషా స్వచ్ఛత, సాహిత్య నాణ్యత, కాపీరైట్‌ల విషయంలో కొన్ని సవాళ్లను కూడా విసిరింది. ఈ సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొంటే, సాంకేతికత అనేది తెలుగు భాషా, సాహిత్య భవిష్యత్తుకు ఒక బలమైన పునాదిని వేస్తుంది. సాంకేతికతను ఒక సాధనంగా మాత్రమే చూసి, దానిని వివేకంతో ఉపయోగిస్తే, తెలుగు భాష, సాహిత్యం మరింత ఉన్నత శిఖరాలకు చేరుకుంటాయి అనడంలో సందేహం లేదు.

**ఆధార గ్రంథాలు :**

1. ముద్దుకృష్ణ, శ్రీనివాస్. “తెలుగు సాహిత్యం: గతం, వర్తమానం”. సాహిత్య అకాడమీ, 2021.
2. నరసింహరావు, పి. “సోషల్ మీడియా తెలుగు”. ప్రజాశక్తి బుక్ హౌస్, 2020.
3. శ్రీదేవి, ఎస్. “తెలుగు కథపై సాంకేతికత ప్రభావం”. అంతర్జాతీయ జర్నల్ ఆఫ్ లిటరరీ స్టడీస్, సంపుటి15, సంచిక 3, 2023.
4. శంకర్, ఎ. “భారతీయ భాషలు, సాంకేతికత”. నేషనల్ బుక్ ట్రస్ట్, 2020.
5. గూగుల్ తెలుగు ప్రాజెక్ట్ రిపోర్ట్ (Google Telugu Project Report), 2024.
6. తెలుగు వికీపీడియా ఆర్కైవ్స్ (Telugu Wikipedia Archives) – విభిన్న వ్యాసాలు.